ప్రకాశం జిల్లా                    తేది:19.02.2025

రాష్ట్రాన్ని నాటుసారా రహితంగా మార్చడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని ఎక్సైజ్ , గనులు , భూగర్భవనరుల శాఖ మాత్యులు శ్రీ. కొల్లు రవీంద్ర చెప్పారు. ఇందుకోసమే ' నవోదయం - 2.0 ' కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. నాటు సారా తయారీ, వినియోగాన్ని నిర్మూలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ' నవోదయం - 2.0 ' రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని బుధవారం ఒంగోలులోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు శ్రీ. డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామితో కలిసి ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను ఉద్దేశించి మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో ప్రారంభించిన ప్రతి కార్యక్రమం గ్రాండ్ సక్సెస్ అవుతున్నట్లు చెప్పారు. అందుకే ఈ కార్యక్రమాన్ని కూడా ఒంగోలులో ప్రారంభించాలని నిర్ణయించామన్నారు. మన దేశానికీ, రాష్ట్రానికీ యువతే అంత్యంత ముఖ్యమైన సంపద అని మంత్రి వ్యాఖ్యానించారు. వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలు, ప్రజలపై ఉందన్నారు. గతంలో  2016లో నవోదయం కార్యక్రమంతో దాదాపు 10 జిల్లాల్లో నాటు సారాను నిర్మూలించామని చెప్పారు. ఆర్థికంగా,  ఆరోగ్యపరంగా పేదలు చితికిపోకూడదన్న లక్ష్యంతోనే మరోసారి నవోదయం కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. గంజాయి,  డ్రగ్స్, నాటుసారా విషయంలో యువత అప్రమత్తంగా ఉండాలని మంత్రి పిలుపునిచ్చారు. కల్తీ మద్యాన్ని నిషేధించి పాత బ్రాండ్లను పునరుద్ధరించామని, మద్యం తయారీ పై ప్రత్యేక నిఘా పెట్టి 12 రకాల పరీక్షలు చేసిన తర్వాతనే షాపులకు తరలించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మరోవైపు గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు అక్రమ రవాణాను అడ్డుకునేలా ఈగల్ టీమ్స్ ఏర్పాటు చేశామన్నారు. గంజాయి, డ్రగ్స్ ఎక్కడ కనిపించినా, ఎక్కడ అమ్మకాలు జరుగుతున్నా 14405, 1972 నంబర్లకు కాల్ చేసి సమాచారం అందించాలని మంత్రి పిలుపునిచ్చారు. ఆరు నెలల్లో నూరు శాతం గంజాయి రహిత రాష్ట్రంగా ఏపీని తయారు చేసేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామన్నారు. గంజాయి, డ్రగ్స్, నాటు సారా వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలపై గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తామని మంత్రి చెప్పారు. అభివృద్ధి పరంగానూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు భారీగా నిధులు కేటాయించుకున్నామని చెప్పారు. నీటి వనరులను సమర్థంగా వినియోగించుకోవడం ద్వారా రాష్ట్రాన్ని సశ్యశ్యామలం చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పెట్టుబడులను ఆహ్వానించేందుకు ముఖ్యమంత్రి శ్రీ.నారా చంద్రబాబు నాయుడు పడుతున్న శ్రమను ప్రతి ఒక్కరూ గుర్తించాలని ఆయన అన్నారు. ఇప్పటికే గృహ నిర్మాణం, గుంతలు రహిత రోడ్లు, ఉద్యోగ, ఉపాధి పై ప్రత్యేక కార్యాచరణ ప్రకటించామని, తాజాగా రాష్ట్రాన్ని నవోదయం వైపు అడుగులు వేయించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని మంత్రి వివరించారు.

మరో మంత్రి శ్రీబాలవీరాంజనేయ స్వామి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ను  నాటుసారా, డ్రగ్స్,  మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా మార్చాలనే  లక్ష్యంతో ముఖ్యమంత్రి , ఎక్సైజ్ శాఖ మంత్రి పని చేస్తున్నారని అన్నారు. అందుకే

ప్రత్యేకంగా ఈగల్ వ్యవస్థను ఏర్పాటు చేసి బడ్జెట్లో రూ.100 కోట్లను కేటాయించినట్లు చెప్పారు. యువత నిర్వీర్యం కాకూడదనే ఆలోచనతోనే ప్రభుత్వం ఇన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎక్సైజ్ అధికారులు కూడా ఇదే స్ఫూర్తితో క్షేత్రస్థాయిలో పనిచేయాలని ఆయన చెప్పారు. గత ఐదేళ్లలో మారుమూల ప్రాంతాల్లోని కాలేజీలలో కూడా డ్రగ్స్ దొరికిన సందర్భాలు ఉన్నాయని, ఈ పరిస్థితిని సమూలంగా మార్చడం పై దృష్టి సారించాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

ఒంగోలు ఎమ్మెల్యే శ్రీ.దామచర్ల జనార్ధన రావు మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని, తమపై తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని వారికి సూచించారు. జిల్లాలో ఏ రూపంలోనూ మాదకద్రవ్యాలు లేకుండా చేసేలా చర్యలు చేపట్టిన అధికార యంత్రాంగానికి సహకరించాలని విద్యార్థులకు చెప్పారు.

మార్కాపురం ఎమ్మెల్యే శ్రీ. కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ పశ్చిమ ప్రాంతంలోని మారుమూల గిరిజన ప్రాంతాలలో నాటుసారా తయారీని పూర్తిస్థాయిలో నిర్మూలించడంపై ప్రభుత్వం దృష్టి సాధించిందన్నారు. డ్రగ్స్ , నాటు సారా తయారీ, వినియోగాన్ని గుర్తిస్తే ఆ సమాచారాన్ని అధికారులకు తెలియజేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

సంతనూతలపాడు ఎమ్మెల్యే మాట్లాడుతూ మాదకద్రవ్యాలు, నాటు సారా వినియోగం వలన కలిగే అనర్థాలపై విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి ఉండాలని అన్నారు. భవిష్యత్తు ఆశలను , ఆరోగ్యాన్ని డ్రగ్స్, నాటు సారా దెబ్బతీస్తాయని చెప్పారు.

దర్శికి చెందిన ప్రముఖ వైద్యురాలు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధతోనే ప్రభుత్వం నాటుసారా, ఇతర డ్రగ్స్ ను నిర్మూలించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. మన ఆరోగ్యం, మన కుటుంబ సభ్యుల ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందన్నారు. దేశ భవిష్యత్తుకు ఆధారమైన యువత నాటు సారా, డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండాలని ఆమె పిలుపునిచ్చారు.

జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ నాటు సారా, గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. వీటికి బానిసలుగా మారి భవిష్యత్తును, ఆరోగ్యాన్ని పాడుచేసుకోవద్దని సూచించారు. అటవీ ప్రాంతాలలో నాటుసారా తయారీ కాకుండా సిబ్బంది మరింత దృష్టి సారించి నాటుసారా రహిత జిల్లాగా ప్రకాశం జిల్లాను మొదటి స్థానంలో నిలిపేందుకు అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు.

ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏ ఆర్ దామోదర్, ఐ.పి.యస్., గారు మాట్లాడుతూ నాటుసారాను తయారు చేయటం, అమ్మటం, సేవించడం, దాని వలన కలిగే అనర్ధాలు తెలియకుండా చాలామంది ప్రజలు అనారోగ్యపాలు

అవ్వటం మరియు ఇబ్బందులు గుర్తించి నాటుసారా సమూలంగా నిర్మూలించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నవోదయం 2.0 కార్యక్రమం చేపట్టిందన్నారు. నాటుసారా వల్ల ప్రజలు అనారోగ్యం బారిన పడి ప్రాణాలు కోల్పోవడం, అవయవాలు చెడిపోవడం జరుగుతుందని, ఎన్నో కుటుంబాలు రోడ్డున పడటం జరుగుతుందని, గంజాయి వంటి మాదకద్రవ్యాలకు తెలియని వయసులో బానిసలై కొంత మంది యువత తమ ఆరోగ్యాన్ని, కెరియర్ ను నాశనం చేసుకుంటున్నారని, కావున యువత డ్రగ్స్ ని వారి దరి చేరనియ్యరాదని, ఒకసారి డ్రగ్స్ కేసుల్లో పట్టుబడితే భవిష్యత్తులో ఉద్యోగాలు పొందలేరని తెలిపారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల కష్టాలు గుర్తెరిగి క్రమశిక్షణతో చదువుకోవాలన్నారు. జిల్లాలో డ్రగ్స్, గంజాయి మరియు నాటుసారా నిర్మూలన కొరకు పోలీస్ శాఖ ఎప్పుడు ముందుంటుందని, ప్రజలు మరియు విద్యార్థులకు వాటి వలన కలిగే దుష్ప్రభావాలు, పరిణామాలు గురించి పెద్ద ఎత్తున అవగాహన కల్పించటం, ఎన్ఫోర్స్మెంట్ ముమ్మరం చేయటం మరియు చట్టపరమైన చర్యలు తీసుకోవటం, అవసరమైతే వారిపై పిడి యాక్ట్ నమోదు చేయడం కూడా జరుగుతుందన్నారు. కావున జిల్లాలో ప్రజలు నాటుసారా, మాదకద్రవ్యాల నిర్మూలనలో తమ వంతు సహకరిస్తే ఎంతో మందిని ప్రాణాలను కాపాడినవారు అవుతారని జిల్లా ఎస్పీ గారు అన్నారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల అమ్మకం ,రవాణా, వినియోగానికి సంబంధించిన సమాచారాన్ని 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు నాటు సారా సంబంధించిన టోల్ ఫ్రీ నెంబర్ 14405 కు లేదా పోలీస్ డయల్ 100/112 తెలియజేయాలని, అట్టివారు వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

ఎక్సైజ్ కమిషనర్ శ్రీ. నిశాంత్ కుమార్, ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ శ్రీ . రాహుల్ దేవ్ శర్మ మాట్లాడుతూ నవోదయం కార్యక్రమం ప్రాధాన్యాలను, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు.

కౌన్సిలింగ్ తో బయటపడ్డాం...

గంజాయికి బానిస అయ్యి ఆరోగ్యాన్ని, కుటుంబ సభ్యుల ప్రేమను కోల్పోయిన తమకు ఎక్సైజ్ అధికారులు కౌన్సిలింగ్ ఇప్పించారని, తిరిగి బాధ్యతాయుతమైన బిడ్డలుగా, తల్లిదండ్రుల ఆశలకు ప్రతిరూపాలుగా జీవించేలా చర్యలు తీసుకున్నారని ఈ సందర్భంగా ముగ్గురు యువకులు సభా వేదిక సాక్షిగా వివరించారు.

నాటు సారా, డ్రగ్స్, గంజాయి వినియోగించడం వలన కలిగే దుష్ప్రభావాలను తెలియజేస్తూ సమాజంలో చైతన్యం నింపేలా రూపొందించిన ప్రత్యేక గీతాన్ని ఈ సందర్భంగా మంత్రులు, ఉన్నతాధికారులు విడుదల చేశారు. ఈ దిశగా ముద్రించిన పోస్టర్లను కూడా వారు ఆవిష్కరించారు. ఈ పాట రచించిన కడప జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వినోద్ ను మంత్రి కొల్లు రవీంద్ర ఈ సందర్భంగా సత్కరించారు. నాటు సారా, ఇతర మాదక ద్రవ్యాలను తాము వినియోగించబోమని, సమాజంలోనూ ఎవరు వాటి బారిన పడకుండా తమ వంతు బాధ్యతగా ప్రభుత్వ యంత్రాంగానికి సహకరిస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. వీటి వినియోగం వలన కలిగే అనర్ధాలపై అవగాహన కల్పించేలా ఈ కార్యక్రమంలో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు విద్యార్థులను ఆలోచింపచేసాయి. నాటుసారా, డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ ఆవిష్కరణకు ఆకాంక్షగా

పావురాలను, బెలూన్ లను మంత్రులు, ఉన్నతాధికారులు గాలిలోకి ఎగురవేశారు. అనంతరం ఎస్పీ కార్యాలయం నుంచి విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటర్లో మానవహారం ప్రదర్శించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మ్యారీటైం బోర్డు చైర్మన్ శ్రీ .దామచర్ల సత్యనారాయణ, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ శ్రీ. నూకసాని బాలాజీ, కనిగిరి ఎమ్మెల్యే శ్రీ. ఉగ్ర నరసింహారెడ్డి, ఒంగోలు నగర మేయర్ శ్రీమతి గంగాడ సుజాత, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీ . ఖాజా మొహియుద్దీన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.










PRAKASAM
POLICE


నవోదయం 2.0






ప్రకాశం పోలీస్
హెల్మెట్ పెట్టుకో
బ్రో!!!
హెల్మెట్ ధరించండి!
ప్రాణాలు కాపాడుకోండి!!
PRAKASAM POLICE
డ్రగ్స్ వద్దు బ్రో...
ఒంగోలు తాలూకా పోలీస్ - ప్రకాశం జిల్లా




నవోదయం 2.0

